క్లుప్తంగా

స్నేహ యూత్ అధ్యక్షుడిగా శ్రీనివాస్ గౌడ్



వలిగొండ : మండలంలోని నాగారంలో సోమవారం స్నేహ యూత్ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం క మిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వంగాల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులుగా అల్లి మహేష్, ఎగ్గే మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా సైదులు, స హా యకార్యదర్శిగా బర్ల గణేష్, ప్రచార కార్యదర్శిగా తాళ్ల మహేష్, కోశాధికారిగా శివకు మార్, మీడియా అర్గనైజర్‌గా సత్యం ఎన్నికయ్యారు.

నూతన కమిటీ ఎన్నిక



నూతన కమిటీని సన్మానిస్తున్న రజక సంఘం నాయకులు

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల గ్రామంలో సోమవారం రజక సంఘం సమావేశాన్ని నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా తూముకుంట గణేష్‌ని, ఉపాధ్యక్షుడిగా వడ్లకొండ రమేష్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ అనిల్, కార్యదర్శి తూముకుంట సాయి, కోశాధికారి భాస్కర్, సలహాదారులుగా చంద్రయ్య, నరసింహులు, మధు, సుదర్శన్‌లు నియమితులయ్యారు. కార్యక్రమంలో సభ్యులు నాగులు, రమేష్, శ్రీకాంత్, వినోద్ కుమార్, వెంకటేష్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్మీ డే



మల్లేష్‌ను సన్మానిస్తున్న యువకులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో నేషనల్ ఇండియన్ ఆర్మీ డేను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్మీ జవాన్ లోడి మల్లేష్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి అధ్యక్షుడు పి.శ్యంతన్‌రాజు, కార్యదర్శి ఎలిమినేటి మురళీకృష్ణ, గోవర్ధన్, మల్లం నర్సయ్య, బండారు సత్యనారాయణ, శ్రీనివాస్, యాస కిరణ్, నాతి రాము తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ సంఘం అధ్యక్షుడిగా స్వామి



వలిగొండ : మండలంలోని గురునాథపల్లిలో సోమవారం అంబేద్కర్ సంఘం అధ్యక్షుడిగా జక్క స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జువ్వి మంజుల, అలివేలు, యాదమ్మ, భవాని ప్రసాద్, ప్ర భాకర్, ఈరయ్య, సల్వాద్రి రామకృష్ణ, రాజు, జయకుమార్, రఘు, జక్క స్వామి, మహేష్, మధుకర్, శ్రావణ కుమార్, రాంచందర్, రవి పాల్గొన్నారు.

22న 'మోదుగు రేకులు' పుస్తకావిష్కరణ



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న సంస్థ సభ్యులు

మోత్కూరు : ప్రజాభారతి సాహితీ సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన మోత్కూరు ప్రాంత ప్రతిభామూర్తుల పరిచయాలతో కూడిన 'మోదుగు రేకులు' పుస్తకాన్ని ఈ నెల 22న ఆవిష్కరించనున్నట్లు సంస్థ అధ్యక్షుడు తొర్ర ఉప్పలయ్య తెలిపారు. సోమవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీవిద్యా నికేతన్ పాఠశాలలో పుస్తకావిష్కరణ సభకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజా భారతి గౌరవ సలహాదారు అభినయ శ్రీనివాస్ మాట్లాడుతూ కార్యక్రమం విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మర్రి జయశ్రీ, వారాల యాదగిరి, దేవినేని అరవిందరాయుడు, మనోహరాచారి, కాంబోజి మహేందర్, బోళ్ల హనుమంతు, కోమటి మత్స్యగిరి, వెంకటేశ్వర్లు, బయ్యని వెంకటేశ్వర్లు, బయ్యని రాజు పాల్గొన్నారు.

క్షౌరశాల నిర్మాణానికి రూ.50వేల విరాళం



విరాళం అందజేస్తున్న దాతలు

రామన్నపేట : మండలంలోని ఇంద్రపాలనగరం వైకుంఠధామం వద్ద క్షౌ రశాల నిర్మాణానికి గ్రామానికి చెందిన ఈరపాక రాజేష్, ఆర్యన్‌లు సోమవారం గ్రామ పంచాయతీకి రూ.50వేల విరాళాన్ని అందజేశారు. దాతలు తమ తండ్రి ఈరపాక దశరథ జ్ఞాపకార్థం విరాళాన్ని సర్పంచ్ కాటేపల్లి సిద్దమ్మయాదయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధపా ర్టీల నాయకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో అదనపు వసతులు

రామన్నపేట : రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిలో అదనపు వసతులను అందుబాటులోకి తెచ్చారు. బ్లడ్‌బ్యాంక్, వెయిటింగ్ హాల్‌తో పాటు ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా ఆరోగ్య స్వస్థత కేంద్రం నిర్మించారు. స్వస్థత కేంద్రంలో నిపుణుల పర్యవేక్షణలో గర్భిణులకు వ్యాయామం, ప్రాణయామం చేయించనున్నారు. అత్యవసర వైద్యసేవల నిమిత్తం బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేశారు. అదేవిధంగా శవ పరీక్షల నిమిత్తం వచ్చేవారి కోసం మార్చురీ సమీపంలో వెయిటింగ్ హాల్ నిర్మించారు. మార్చురీని సైతం ఆధునీకరించారు. ఆక్సిజన్ ప్లాంట్‌ను అందుబాటులోకి తెచ్చారు. ప్రతీ బెడ్‌కు ఆక్సిజన్ అందేవిధంగా పైప్‌లైన్ ఏర్పాటు చేశారు.



ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన బ్లడ్‌బ్యాంక్



స్వస్థత కేంద్రం



వెయిటింగ్ హాల్

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



భువనగిరి : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



రామన్నపేట : వెల్లంకిలో..

భువనగిరి : మండలంలోని చందుపట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2002–03 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు సోమవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులు పుండరీకం, బుచ్చిరెడ్డి, ప్రవీణ్‌కుమార్, బాలరాజు, దశరథరెడ్డి, యాదగిరిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాక వెంకటేష్ యాదవ్, ఎం కృష్ణ, బాలకృష్ణ, చిన్నం వెంకటేష్, సునీత, లక్ష్మీ, శ్రీలత, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాతృభూమి రుణం తీర్చుకోలేనిది : కూరెళ్ల విఠలాచార్య

రామన్నపేట : కన్నతల్లి లాంటి మాతృభూమి రుణం తీరుకోలేనిదని దాశరథి పురస్కారగ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య అన్నారు. సోమవారం మండలంలోని వెల్లంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003–04 ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎంత ఉన్నత స్థానానికి ఎదిగినా తల్లితండ్రులను, పుట్టిన ఊరును చదివిన బడిని మరిచి పోకూడదన్నారు. విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగడమే గురువులకు ఇచ్చే నిజమైన గురుదక్షిణ అని తెలిపారు. అనంతరం పూర్వవిద్యార్థులు విద్య నేర్పిన గురువులను సన్మానించి ఆశీర్వాదం పొందారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశం, కృష్ణయ్య, ప్రభాకరశర్మ, వెంకటేశ్వర్లు, అంజిరెడ్డి, శ్రీనివాస్, వెంకటరమణ, ఆరీఫ్, క్రిష్టారెడ్డి, పాల్గొన్నారు.

ఆనందోత్సాహాలతో సంక్రాంతి సంబరాలు

భువనగిరి : భువనగిరి పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా ఆదివారం సంక్రాంతి, సోమవారం కనుమ పండుగ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆర్యవైశ్య సంఘం భువనగిరి ఆధ్వర్యంలో వైఎస్సార్ గార్డెన్‌లో భారత్‌నగర్, కోమటివాడ సౌజన్యంతో సీతాకల్యాణం, రుక్మిణి, పార్వతి, తులసి, గోదా కల్యాణాన్ని నిర్వహించారు. అనంతరం మహిళలు పంచవటి నోములను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం చైర్మన్ పులిగిల్ల రజిని, మోహన్‌గుప్తా, ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అరూర్ రవికాంత్ గుప్తా, మంచికంటి హరిబాబు, రంగా లక్ష్మయ్య పాల్గొన్నారు.

బీఎన్ తిమ్మాపురంలో..

మండలంలోని బీఎన్ తిమ్మాపురం గ్రామంలో బీఎన్‌జీ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీల్లో గెలుపొందిన విజేతలకు పాల సంఘం చైర్మన్ నర్సింహ బహుమతులను అందజేశారు. అలాగే మండలంలోని వడాయిగూడెం గ్రామంలో దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి సర్పంచ్ గుండు మనీష్‌గౌడ్ బహుమతులతో పాటు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండల వ్యాప్తంగా సంక్రాంతి వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. పిల్లలు, యువకులు పతంగులను ఎరగవేసి సందడి చేశారు.

రామన్నపేట : మండలవ్యాప్తంగా ఆదివారం సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్నారు. గంగిరెద్దులు తమ విన్యాసాలతో అలరించాయి. మహిళలు వాయినాలు సమర్పించారు. గ్రామాల్లో వివిధ ప్రజాసంఘాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. కక్కిరేణిలో క్రికెట్‌పోటీల విజేతలకు ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, శోభనాద్రిపురంలో వ్యవసాయకార్మికసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు వైస్ ఎంపీపీ ఉపేందర్ బహుమతులను ప్రదానం చేశారు.

బొమ్మలరామారం: మండల వ్యాప్తంగా సంక్రాంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు రకరకాల ముగ్గులను వాకిట్లో వేస్తూ సందడి చేశారు. పిండి వంటలు, పతంగులను ఎగర వేసి ప్రతి ఒక్కరూ సంతోషంగా పండగను జరుపుకున్నారు.

ఆత్మకూరు(ఎం): మండలవ్యాప్తంగా ఆదివారం సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, స్థానిక సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవిత, ఉప సర్పంచ్ నవ్య ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.



భువనగిరి : పంచవటి నోములో పాల్గొన్న మహిళలు



భువనగిరి : వడాయిగూడెం వీధుల్లో ముగ్గులు వేస్తున్న మహిళలు



రామన్నపేట : గంగిరెద్దుకు పూజలు చేస్తున్న మహిళలు



భువనగిరి : బీఎన్ తిమ్మాపురంలో బహుమతులు అందజేస్తున్న నాయకులు

చౌటుప్పల్ : మండల వ్యాప్తంగా సంక్రాంతి పర్వదిన వేడుకలను ప్రజలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. పలు గ్రామాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. యువకులు, చిన్నారులు పతంగులను ఎగురవేస్తూ సందడి చేశారు. రైతులు, వ్యవసాయ ఆధారిత కుటుంబాలు గోవులకు ప్రత్యేక పూజలు చేశారు. బంధువులు, వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారు స్వగ్రామాలకు రావడంతో ఆయా గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది.

సంప్రదాయానికి ప్రతీక ముగ్గులు

సంప్రదాయానికి ప్రతీక ముగ్గులు అని మండల వ్యవసాయాధికారి ముత్యాల నాగరాజు, మున్సిపల్ కౌన్సిలర్ కొరగోని లింగస్వామి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మున్సిపాలిటీ పరిధిలోని లింగారెడ్డిగూడెం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆరుట్ల లింగస్వామి, శ్యాం, స్వామి, లింగస్వామి, ఊదరి నరేష్, ఊదరి నర్సింహ, ఆరుట్ల యాదయ్య, నర్సింహ, భిక్షపతి, యాదగిరి, రామచంద్రన్, గణేష్, కిరణ్, సాయి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండల వ్యాప్తంగా ఆదివారం మకర సంక్రాంతి పర్వదినాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు వేశారు. యువకులు ఉత్సాహంగా గాలిపటాలను ఎగురవేసి సందడి చేశారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన గంగిరెద్దుల విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

అడ్డగూడూరు : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఆదివారం సంక్రాంతి, సోమవారం కనుమ పండుగ వేడుకలను ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని మంగమ్మగూడెంలో టీవీయూవీ వ్యవస్థాపక అధ్యక్షుడు బాలెంల సైదులు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మండలంలో ఎస్వీఆర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా యూత్ క్లబ్‌కు రూ. 5 వేలను ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో తుప్పతి బీరప్ప, గణేష్, బాలరాజు, భిక్షం, చిన్నం రాములు, సత్తయ్య, నరేందర్‌రెడ్డి, వెంకన్న, కంచి నరేష్,సాయిరెడ్డి, బాలెంల కృష్ణ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల వ్యాప్తంగా ఆదివారం సంక్రాంతి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఇళ్ల ఎదుట రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టి నవధాన్యాలు పోశారు.

గుండాల : సంక్రాంతి పర్వ దినాన్ని పురస్కరించుని మండలంలోని సీతారాంపురం గ్రామంలో శ్రీకృష్ణ గ్రూపు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మలిపెద్ది మాధవి, న్యాయవాది ఎంఏ.రహీం, ఉప సర్పంచ్ మల్లేష్, చలపతిరావు, భాస్కర్‌రెడ్డి, స్వామి పాల్గొన్నారు.

వలిగొండ : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని కెర్చిపెల్లిలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం స్థానిక సర్పంచ్ మద్దెల మంజుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మల వెంకట్ రెడ్డి, ముద్దసాని కిరణ్ రెడ్డి, గూడూరు శేఖర్ రెడ్డి, వెంకటేష్, జంగయ్య, నర్సింహ, లింగస్వామి, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ : బహుమతులు అందజేస్తున్న ఏఓ ముత్యాల నాగరాజు, కౌన్సిలర్ లింగస్వామి



గుండాల : సీతారాంపురంలో బహుమతులు అందజేస్తున్న సర్పంచ్ మాధవి



వలిగొండ : విజేతలకు బహుమతులు అందజేస్తున్న నాయకులు

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి



బహుమతులను అందజేస్తున్న నాయకులు

గుండాల : క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని ఎస్ఐ యాకన్న అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని వస్తాకొండూర్ గ్రామంలో నిర్వహిస్తున్న వాలీబాల్, కబడ్డీ పోటీలు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ పిట్టల హేమలత పూర్ణచంద్, మాజీ సర్పంచ్ పిట్టల హేమలతపూర్ణ చంద్, మాజీ సర్పంచ్ పిట్టల సోమయ్య, నాయకులు వీరమల్ల సోమయ్య, యాట రాజు, ప్రవీణ్‌కుమార్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆదివారం మండలంలోని జలాల్‌పురం గ్రామంలో జలాల్‌పురం స్పోర్ట్స్ ఆధ్వర్యంలో సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. విజేతలైన తేజ యూత్‌కు మొదటి బహుమతి వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్ సహకారంతో రూ.5116లు, ద్వితీయ బహుమతి జలాల్‌పురం ఓల్డ్ సిటీకి రూ.2500లు నగదు, షీల్డ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, సర్పంచ్ పర్నె రజిత మల్లారెడ్డి, ఉపసర్పంచ్ బాలరాజు, ఆర్గనైజర్లు శంకర్, నిరంజన్ పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

యాదగిరిగుట్ట రూరల్: యువత క్రీడల్లో రాణించాలని కో ఆప్షన్ మెంబర్ బబ్బూరి శంకర్ అన్నారు. మండలంలోని వంగపల్లి గ్రామంలో మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి గ్రేస్ బాల్ క్రికెట్ పోటీలను సోమవారం పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్గనైజర్స్ కానుగు రాజీవ్ గౌడ్, కానుగు బొట్టు రాజ్ గౌడ్, ఎండీ అజ్జు, కానుగు వెంకటేష్ గౌడ్, గోపి క్రిష్ణ, లక్ష్మణ్, నరేష్, నాగరాజు మహేష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత



గుండాల : ఆర్థికసాయం అందజేస్తున్న బీజేపీ నాయకులు

ఆలేరురూరల్ : మున్సిపాలిటీలోని క్రాంతినగర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త చింతకింది సత్యనారాయణ ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి మృతిడి కుటుంబానికి రూ. 10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పుట్ట మలేషం మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ సర్పంచ్ మురళి, బాలస్వామి, కౌన్సిలర్లు బేతి రాములు, నర్సింహులు, వెంకటయ్య, పూల శ్రవణ్, అంజన్‌కుమార్, నాగరాజు, ఫయాజ్, సిద్దిరాజు, సత్తయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని సీతారాంపురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన జోగు సోమయ్య కుటుంబానికి సోమవారం బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఎం.ఏ.రహీం రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మలిపెద్ది మాధవి, ఎం.కాశయ్య, మల్లారెడ్డి, సురేష్, మల్లయ్య, సురేందర్ రెడ్డి, దయాకర్‌రెడ్డి, మల్లేష్, మొగిలిపాక రవి తదితరులు పాల్గొన్నారు. గంగాపురం గ్రామానికి చెందిన నిరుపేద మహిళ జమాలాబి ఇటీవల మృతి చెందారు. మృతురాలి కుటుంబానికి సోమవారం బీజేపీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్ రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మరాటి బీరప్ప, బుక్కా చంద్రశేఖర్, విజయ్‌రెడ్డి, కాలి శ్రీను, సురేష్, ప్రశాంత్ పాల్గొన్నారు. మండలంలోని తుర్కలశాపురం గ్రామానికి చెందిన బద్దుల సోమక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం ఆటో డ్రైవర్ యూనియన్ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి రూ.15 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్డా డైరెక్టర్ ఇమ్మడి దశరథ గుప్తా, సురేష్, కొండయ్య, అయోధ్య, నాగయ్య పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని రాయరావుపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన రొంపి పెంటయ్య, బండ పోచమ్మల కుటుంబాలను సోమవారం ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్ పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి రూ. 10వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట సర్పంచ్ బొర్ర సతోష రమేష్, వార్డు సభ్యులు ఉన్నారు.

రాజాపేట : మండలంలోని రేణుకుంట గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు ఆడెపు బాలరాజు ఇటీవల మృతిచెందాడు. 1998–99 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థులు సుకన్య సమృద్ధి యోజన పథకం క్రింద బాలరాజు కుమార్తె పేరు మీద రూ. 1లక్షా 50వేలను ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. రూ.10వేల ఆర్థికసాయంతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు.

బ్రిడ్జి నిర్మించాలని నిరసన



నిరసన తెలుతుపున్న సీపీఎం నాయకులు

భువనగిరి : మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామ పరిధిలోని కాళేశ్వరం ప్రాజెక్టు కాల్వ పై వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్‌చేస్తూ సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ..కాల్వ అవతల వైపు సుమారు 150 మంది రైతులకు సంబంధించిన 450 ఎకరాల భూమి ఉందన్నారు. కాల్వ పై బ్రిడ్జి నిర్మాణం లేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల కమిటి కార్యవర్గ సభ్యులు అశోక్, గ్రామ శాఖ కార్యదర్శి కూకుట్ల కృష్ణ, రైతులు మల్లయ్య, యాదగిరి, ఐలయ్య, కిరణ్, శివయ్య, రామచంద్రం, నాగరాజు, సాయమ్మ, వెంకటయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎలిమ్ చర్చికి విరాళం

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల గ్రామంలోని ఎలిమ్ చర్చికి బీఆర్ఎస్ గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు బూడిద ప్రవీణ్ సోమవారం రూ.10 వేలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ప్రవీన్, సూరారం యాదయ్య, కిష్టయ్య, సిరిపురం యాదయ్య, అశోక్ పాల్గొన్నారు.

గోమాతకు పూజలు



గోమాతకు పూజలు చేస్తున్న భక్తులు

ఆలేరురూరల్ : ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని బహదూర్ పేటలోని సారబుడ్ల సావిత్రమ్మ లక్ష్మారెడ్డి గోశాలలో సోమవారం బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు పేరుపు రాములు, జనని స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు మైదం భాస్కర్ పూజలు చేశారు. ఈ సందర్భంగా గోశాల కమిటీ సభ్యులు వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సలీం, రాజు, వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాయావతి జన్మదిన వేడుకలు



కేక్ తినిపించుకుంటున్న బీఎస్పీ నాయకులు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో ఆదివారం బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి జన్మదిన వేడుకలను ఆ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు నాగేశ్వర్, ప్రతాప్, ముక్కెర్ల కిరణ్, రామకృష్ణ, పరశురాములు పాల్గొన్నారు.

'కంటి వెలుగు' ఏర్పాట్ల పరిశీలన

రామన్నపేట : మండలంలోని మునిపంపుల గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని నిర్వహించే హాలును సోమవారం సర్పంచ్ యాదాసు కవితాయాదయ్య పరిశీలించారు. అనంతరం వైద్య సిబ్బంది కంటిపరీక్షలు చేయించుకునే వారి పేర్లను నమోదు చేసుకునే ప్రక్రియను చేపట్టారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి అశ్వినికుమార్, సూపర్‌వైజర్ రమణ, గోపాల్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కనులపండువగా కల్యాణ మహోత్సవం

రాజాపేట : మండలంలోని బొందుగుల గ్రామంలో వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని ఆదివారం రాత్రి కనులపండువగా నిర్వహించారు. సోమవారం రాత్రి సాంప్రదాయబద్ధంగా ఎడ్ల ఊరేగింపు నిర్వహించారు. ఉదయం ఆలయంలోని మూలదేవతా విగ్రహాలకు ఆరాధన, అర్చన, అభిషేకాలు ఆలయ పూజారి నిర్వహించారు. అనంతరం పల్లకిసేవ, రథోత్సవం నిర్వహించారు.

గ్రంథాలయానికి పుస్తకాల బహూకరణ

మోత్కూరు : మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన ప్రముఖ కవయిత్రి, ప్రజా భారతి సభ్యురాలు గజం ఉమాసత్య సోమవారం మోత్కూరు శాఖ గ్రంథాలయానికి తను రచించిన మనో చైతన్య పుస్తకాలను గ్రంథాలయ చైర్మన్ కోమటి మత్స్యగిరికి అందజేశారు. పుస్తకాలను గ్రంథాలయానికి అందజేయడం పట్ల ప్రజా భారతి అధ్యక్షుడు తొర్ర ఉప్పలయ్య, పూర్వ అధ్యక్షులు దేవినేని అరవింద రాయుడు, హన్మంతు, యాదగిరి, మనోహరాచారి, వెంకటేశ్వర్లు, రాజు, సజ్జనం మనహరాచారి, బాబుచారిలు హర్షం వ్యక్తం చేశారు.

చిన్నారులకు పతంగుల పంపిణీ

మోత్కూరు : సంక్రాంతి పండుగ సందర్భంగా మున్సిపల్ కేంద్రంలోని అన్నెపువాడలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ పతంగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నారులు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, కారుపోతుల వెంకన్న, అన్నెపు నర్సింహ, అన్నెపు సతీష్, దేవరపల్లి రంగారెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు టీ షర్టులు అందజేత

గుండాల : సంక్రాంతి పర్వ దినాన్ని పురస్కరించుకుని మండలంలోని మాసాన్‌పల్లి గ్రామంలో వాలీబాల్ క్రీడాకారులకు సోమవారం పంగ సతీష్‌రెడ్డి టీషర్టులను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడా పోటీల్లో యువత రాణించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎ.రాంరెడ్డి, నాయకులు కె.రవికుమార్, పి.చెన్నారెడ్డి, పి.వెంకట్‌రెడ్డి, బింగి నగేష్, పి.నరేష్, క్రీడాకారులు ఎల్.నవీన్, సురేందర్‌రెడ్డి, విష్ణురెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

బీబీనగర్: మండలంలోని గూడూరు గ్రామంలోని చేగువేరా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బోయపల్లి నర్సింహారెడ్డి, అంజిరెడ్డి, నిఖిల్‌రెడ్డి, అచ్చయ్యగౌడ్, నారాయణరెడ్డి, జైపాల్‌రెడ్డి, సత్యనారాయణ, బాలప్రసాద్, భాస్కర్, శ్రీకాంత్, మహిపాల్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బునాదిగాని కాల్వ పనుల పరిశీలన

బీబీనగర్: బునాదిగాని కాల్వలోని గుర్రపు డెక్క తొలగింపు పనులను సోమవారం ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్ పరిశీలించారు. ఆయన వెంట ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షుడు బాలచందర్, నాయకులు బాల్‌రాజుగౌడ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ



స్వామి వివేకానంద విగ్రహావిష్కరణలో పాల్గొన్న యూత్ సభ్యులు

వలిగొండ : మండలంలోని కెర్చిపెల్లిలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహాన్ని సోమవారం మాత అన్నపూర్ణేశ్వరి కాశీవిశ్వనాథ పీఠాధిపతి స్వామి దుర్గానంద పూరి చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దెల మంజుల నాగరాజు, స్థానిక ఎస్సై ప్రభాకర్, నాయకులు ఎమ్మె వెంకటేష్, హనుమాన్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్ష

వలిగొండ : మండలంలోని వేములకొండ గ్రామాన్ని ప్రభుత్వం నూతన మండలం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష సోమవారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో సామ రాం రెడ్డి, బోడ లక్ష్మి బాలయ్య, సంతోష్, ఆకుల వెంకన్న, బోడ సుదర్శన్, ఎలగందుల అంజయ్య, రసూల్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.